గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

వాతావరణ సూచన : 24-03-2023

చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2023-03-24 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)

| వాతావరణ కారకం | 2023-03-25 | 2023-03-26 | 2023-03-27 | 2023-03-28 | 2023-03-29 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 6.0 | 4.0 | 4.0 | 0.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 35.0 | 35.3 | 35.2 | 35.5 | 35.6 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 24.2 | 24.5 | 24.8 | 24.6 | 24.4 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 79 | 76 | 78 | 75 | 70 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 45 | 43 | 40 | 44 | 42 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 8.0 | 8.0 | 8.0 | 8.0 | 10.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 190 | 160 | 180 | 160 | 120 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 4 | 5 | 4 | 5 | 4 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు కురిసే అవకాశం వున్నది. గరిష్ఠ ఉష్ణోగ్రత 35-36 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 24-25 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

మామిడిలో తామర పురుగుల నివారణగా అజాడిరక్టిన్ 2 మి.లీ. (లేక) వేపనూనె 10 మి.లీ. /లీ. నీటికి చొ.న పిచికారి చేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

వేరుశెనగ కోత చేపడుతున్న రైతులు కాయలను మధ్యాహ్నం వరకు ఆరబెట్టి కాయలో తేమ 9% ఉండేలా నిల్వ చేసుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుతంరబీ వేరుశనగ కోత చేపట్టుతున్న రైతులు విత్తనం కొరకు వాడు కాయలను వేసవిలో నేరుగా మధ్యాహ్నం వరకు నీడలో ఆరబెట్టి కాయలో తేమ శాతం 9% వరకు ఉండేలా చూడాలి. |
| వరి | • ప్రస్తుత వాతావరణం వరిలో కాండం తొలుచు పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. (లేక) క్లోరంత్రనిలిప్రోల్ 0.3 మి.లీ./లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. • ప్రస్తుతం ఉష్ణోగ్రతలు పెరుగుతూ ఉక్కపోతతో కూడిన వాతావరణం వుండే అవకాశం ఉన్నందున పక్వ దశలో వున్న వరిలో సుడిదోమ ఆశించే అవకాశం వుంది. నివారణగా మొక్కలకు గాలి, వెలుతురు తగిలేల పాయలు తీసి |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| | బుప్రొఫెజిన్ @ 1.5 మి.లీ. (లేక) ఇతోఫెన్ ప్రాక్స్ @ 2 మి.లీ./లీ. నీటికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేయాలి. |
| చెరుకుగడ | • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు చేరకులో కాండం తొలుచు పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా ఆలస్యంగా వచ్చిన పిలకలను తీసివేసి మురుగు నీటిపారుదల సౌకర్యం ఉండేలా చూడాలి. • ట్రైకొగ్రామ ఖిలోనిస్ గుడ్డు పరాన్నజీవిని ఎకరాకు 20,000 చొ.న 120 రోజుల నుండి ప్రతి 7-10 రోజుల వ్యవధిలో 6-8 సార్లు పైరులో వదలాలి. • మొక్క క్రింద ఎండుటాకులను రెలచి క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. (లేక) మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ./ లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| మైజ్ | • ప్రస్తుతం వేసవి పంటగా గడ్డి జొన్న, గడ్డి మొక్కజొన్న వంటి పంటలు విత్తుకొనే రైతులు బాల్య దశలో కత్తెర పురుగు ఆశించే అవకాశం ఉన్నందున నివారణగా బాల్య దశలో వేపనూనె 5 మి.లీ./లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకొని 15 రోజుల తరువాత థయోడికార్బ్ 2 గ్రా./లీ. నీటికి చొ.న పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మావిడి | • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకుమామిడి పంటలోతేనెమంచు పురుగులు ఆశించి నష్టపరిచే అవకాశం ఉంది. నివారణగా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. /లీ. నీటికి చొ.న పిచికారి చేసుకోవాలి. • ప్రస్తుతం పెరుగుతున్న ఉష్ణోగ్రతలు మామిడిలో తామర పురుగుల ఉధృతి అధికమయ్యేందుకు అనుకూలం. నివారణగా అజాడిరక్టిన్ 1500 పి.పి.ఎం. 2 మి.లీ. (లేక) వేప నూనె 10 మి.లీ. /లీ. నీటికి చొ.న పిచికారి చేసుకోవాలి. • ప్రస్తుతం ఉష్ణోగ్రతలు పెరుగుతూ ఉన్నందున 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు చొ.న తోటలకి నీరు అందించాలి. దీని వలన పిందె పెరుగుదల బాగా వుండి పిందె రాలుట తగ్గుతుంది. • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు పిందె రాలుట అధికంగా ఉన్నట్లయితే నివారణగా ప్లానోఫిక్స్ 1 మి.లీ./ 4.5 లీ. నీటికి చొ.న కలిపి మొగ్గ మరియు పూతపై పిచికారి చేసుకోవాలి. |
| కస్తూరి మెలోన్ | ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు దోస మరియు పుచ్చ పంటలలో తామర పురుగులు ఆశించి వైరస్ తెగుళ్ళు వ్యాపింపజేసే అవకాశం వుంది. తామర పురుగుల నివారణగా స్పైనోసాడ్ 0.35 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |